'ఎన్నికల హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి'

రఘునాథపల్లి, జనవరి 12 : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పాలకులు నెరవేర్చాలని సీపీఎం జిల్లా నాయకుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మీ పథకంలో పేద మహిళలకు నెలకు రూ.2500, ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, రైతుభరోసాలో ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని రాజు కోరారు. లేకుంటే ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, కడారి ఆంజనేయులు, రవి పాల్గొన్నారు.

'ఆలేటి ఎల్లవ్వ' ఆదాయం రూ.1.30 లక్షలు

పాలకుర్తి, జనవరి 12 : మండలంలోని బమ్మెర శివారులోని ఆలేటి ఎల్లవ్వ ఆలయ పరిధిలో దుకాణాల ఏర్పాటు, పూజా సామగ్రి విక్రయానికి వేలం ద్వారా రూ.లక్షా30 వేల ఆదాయం లభించింది. ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలేటి ఎల్లవ్వ జాతర నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో జాతరలో కొబ్బరికాయల విక్రయం, దర్శనం టికెట్, వాహనాల పార్కింగ్, దుకాణాల ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ జలగం నాగభూషణం నేతృత్వంలో శుక్రవారం వేలం నిర్వహించారు. కొబ్బరికాయల విక్రయానికి రూ.80వేలు, భక్తుల దర్శనం టికెట్ రూ.25వేలు, వాహనాల పార్కింగ్ కోసం రూ.12వేలు, దుకాణాల ఏర్పాటుకు రూ.12,500, అమ్మవారి ప్రసాదం రూ.3 వేలు ఆదాయం సమకూరింది.

పంటల సాగును పరిశీలించిన డీఏవో

చిల్పూరు, జనవరి 12 : మండల కేంద్రంలో రైతులు సాగు చేసిన పంటలను జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ శుక్రవారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తోట రాజు, తోట రవీందర్ పొలాలను పరిశీలించి మాట్లాడారు. సీజన్ల వారీగా సాగు చేసిన పంటలకు ఎరువుల వినియోగం, శాస్త్రీయ సాగు పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

జీడికల్ అంగడి ఆదాయం రూ.13.11 లక్షలు

లింగాలఘనపురం, జనవరి 12 : మండలంలోని జీడికల్ ఆలయానికి అంగడి వేలం ద్వారా రూ.13.11లక్షలు సమకూరిందని ఈవో శేషుభారతి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వేలంలో తిరుమలగిరికి చెందిన గిరికత్తుల రమేశ్ రూ.13,11,111కు దక్కించుకున్నారని తెలిపారు. గత సంవత్సరం ఆలయానికి రూ.13లక్షల5వేలు లభించాయన్నారు. దేవాదాయశాఖ యాదాద్రిభువనగిరి ఇన్‌స్పెక్టర్ సుమతి సమక్షంలో వేలం నిర్వహించగా, ఆలయ సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి మృతి

లింగాలఘనపురం, జనవరి 12 : ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని కుందారంలో విషాదాన్ని నింపింది. స్థానిక ఎస్సై ప్రవీణ్ తెలిపిన ప్రకారం.. కుందారానికి చెందిన వెన్నెల(23)ను రఘునాథపల్లి మండలం కోమళ్లకు చెందిన మల్లయ్యకిచ్చి ఐదేళ్లక్రితం వివాహం చేశారు. కొద్ది రోజుల అనంతరం భర్తతో మనస్పర్థలు ఏర్పడి వెన్నెల తల్లిదండ్రుల వద్ద ఉంటున్నది. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి చెందిన వెన్నెల ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని చికిత్స నిమిత్తం జనగామలోని దవాఖానలో చేర్చగా శుక్రవారం మృతి చెందిందని ఎస్సై తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం జరిపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

'విద్యుత్ తీగలకు దూరంగా పతంగులు ఎగురవేయాలి'

జనగామ చౌరస్తా/స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 12 : సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యుత్ తీగలకు దూరంగా పతంగులను ఎగురవేయాలని ఎన్పీడీసీఎల్ జనగామ డీఈ రవిశంకర్, స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ హుస్సేన్‌నాయక్ ప్రజలను కోరారు. శుక్రవారం వారు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. ముఖ్యంగా భవనాలపై నుంచి, రోడ్ల వెంబడి గాలిపటాల కోసం పరుగులు పెట్టి ప్రమాదం కొనితెచ్చుకోవద్దన్నారు. ఖాళీ ప్రదేశాలు, మైదాన ప్రాంతాల్లో తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలో పతంగులు ఎగురవేయాలని కోరారు. విద్యుత్ వైర్లకు మాంజా దారం చుట్టుకుంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.

'గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ప్రదర్శించాలి'

జనగామ చౌరస్తా, జనవరి 12 : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరుపోతుల పరశురామ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LEASE/ RENT
★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838.
NTW-323112

VEHICLES FOR SALE
★TS05UC-7972 Anil Shivarathri EICHER PRO 6025 FBT-T 2018, గమనిక: ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును. Auction Date: 13-01-2024, Veune: SHRIRAM AUTOMALL INDIA LTD., Cont: Shriram Finanace Limited, D.No. 24-7-29, 1st Floor, Fathima Complex, Kazipet. 9989809938, 9989313186.
NTW-00

CHANGE OF NAME
★I, **MOHAMMED KHAJA NAJMUDDIN, S/o. MOHAMMED KHAJA MOINUDDIN,** R/o. H.No. 7-7-131, Ujilibase, Hanamkonda, DH Suthoon, Warangal, T.S.- 506011, India, have Changed my name to **MOHAMMED KHAJA NAJMUDDIN TABRAIZ** and solemnly declare.
NTW-00

CHANGE OF NAME
★I, **TANVEERSULTHANA, R/o. 1-7-711, Shanti** Nagar, 4th Street, Warangal-Hanumakonda-506 001, T.S. Changed My Name as TANVEER SULTANA, W/o. Mohammad Abdul Khadeer.
NT-319332

CHANGE OF NAME
I, the undersigned **RESHMA** (New Name), previously called **MD RESHMA** (Old Name), and residing at H.No. 5-5-175, Lashkar Bazar, Hanamkonda, Hanumakonda District-506001, T.S., India. and solemnly declare.

LOST DOCUMENT
I, **MUKUND VASANT GADGIL,** S/o. **VASANT GADGIL,** R/o. H.No. 11-23-1774/1, LB Nagar, Warangal, Warangal Urban, My Original Sale Deed Document bearing No. 3001/1983 has been lost while travelling in Auto from Pochammamaidan to MGM, If found please cont.:
7793951479

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

జనగామ పట్టణంలో వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్ : వివేకానంద జయంతి సభలో మాట్లాడుతున్న సీఐ రాజు

నర్మెట : వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం

- క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలి
- ప్రతిఒక్కరూ సేవాభావంతో వ్యవహరించాలి
- వివేకానందుడి జయంతి సభలో పలువురు వక్తలు

జనగామ చౌరస్తా, జనవరి 12 : జనగామలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ హర్షవర్ధన్ వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానందుడిని యువత స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. క్రమశిక్షణ, పట్టుదలతో రాణించాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని హర్షవర్ధన్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల, అధ్యాపకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం..

వివేకానందుడి జయంతి సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బ్లడ్ డొనేషన్ ఇన్‌చార్జి దేవరాయ ప్రశాంత్ నేతృత్వంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవరాయ ఎల్లయ్య, తుమ్మల సంపత్, గర్వందుల నవీన్, సిద్ధిని నవీన్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో వివేకానందుడి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : స్వామి వివేకానందుడు యువతకు స్ఫూర్తిదాయకుడని లింగాలఘనపురం సర్పంచ్ సాదం విజయమనోహర్, కాంప్లెక్స్ హెచ్ఎం మల్లికార్జున్ అన్నారు. స్థానిక హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి తహసీల్ ఆఫీస్ వరకు శాంతి ర్యాలీ చేపట్టారు. అనంతరం వంగ మురళి ఆధ్వర్యంలో పేరణి నృత్యప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమాల్లో ఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరి మల్లేశం, బాధ్యులు కేమిడి వెంకటేశం, నీలం మోహన్, బెజ్జం ఆంజనేయులు, చెన్నూరి లింగరాజు, ఇటుకల చందు, పడిదె కిషన్, కుంటి నర్సయ్య, మేడె శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఏదునూరి నాగరాజు, పల్లపు కార్తీక్, బిట్ల శ్రీనివాస్, మేడె తిరుమల్, భూపాల్‌రెడ్డి, మల్లేశం, మల్లారెడ్డి పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం స్వామి వివేకానంద చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గుండేటి చందర్, ధరావత్ రాజు, ప్రజ్ఞపురం శ్రీధర్, బిజ్జ గోవర్ధన్, బాలకృష్ణ, కొన్నె రాజు, ప్రభాకర్, జహంగీర్, కర్ణాకర్ నగేశ్, ప్రకాశ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొంపెల్లి అంబేద్కర్, బత్తుల నరేందర్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : స్వామి వివేకానందుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సీఐ సట్ల రాజు అన్నారు. జంట పట్టణాలైన స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లిలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. సీఐ సట్ల రాజు, ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ మనిషి పేదవాడిగా పుట్టడం మన తప్పుకాదని, పేదవాడిగా చనిపోవడం మన తప్పు అన్నారు. వివేకానందుడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక సర్పంచ్ బూర్ల విష్ణు, సంఘ సేవకుడు యంజాల ప్రభాకర్, వీటి శ్రీనివాస్, వెంకట్రాంనర్సయ్య, మేకల మల్లేశం, శరత్, గోళి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ ఫాతికుమార్, దస్తగిరి, బైరి బాలరాజు, శ్రీరాములు, పార్శి రంగారావు, రాపర్తి సుధాకర్, కుసుమ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేకానందుడి జయంతి వేడుకలతోపాటు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మౌలి అశోక్ వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జాంబ, అధ్యాపకులు కిషన్‌రావు, రవికుమార్, సూర్యప్రకాశ్‌రావు, యాదయ్య, రాజు, మమత, ఐలయ్య పాల్గొన్నారు.

కొడకండ్ల : నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

జనగామ టౌన్ : వివేకానందుడి జయంతిలో మాట్లాడుతున్న మెప్మా పీడీ హర్షవర్ధన్

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ శివలింగయ్య
- అధికారులతో సమీక్ష

జనగామ చౌరస్తా, జనవరి 12 : గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆన్ జీపీడీపీ/టీపీడీపీ/డీపీడీపీ-2024-25పై సంబంధిత అధికారులతోపాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 17న మొదటి గ్రామ సభ, 20న రెండో గ్రామసభ నిర్వహించాలన్నారు. ఈ నెల 31వ తేదీలోపు వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య పనుల్లో భాగంగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్న మంచినీటి వివరాలను సేకరించి ఈ నెల 17వ తేదీలోపు పూర్తి స్థాయి నివేదికను అందించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. మంచినీటి సరఫరాలో ఏర్పడుతున్న సమస్యలను నివేదికలో పొందుపర్చాలని సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో రోజుకు 50మంది కూలీలను పనిలోకి తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. దీనిపై సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీలోపు పంచాయతీల వారీగా అభివృద్ధి ప్రణాళికలను నివేదిక రూపంలో పంపించాలన్నారు. ఈ సమావేశంలో డీపీవో రంగాచారి, సీపీవో ఇస్మాయిల్, డీఆర్డీవో మొగులప్ప, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య

మత్తు పదార్థాలపై పోలీసుల ఉక్కుపాదం

పాలకుర్తి రూరల్, జనవరి 12: గంజాయి, గుడుంబా, గుట్కా వంటి మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతామని పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవనపల్లి విశ్వేశ్వర్ అన్నారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పలు దుకాణాలను సీఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గంజాయి ఉత్పత్తి చేసినా, విక్రయించినా క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడొద్దని చెప్పారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, బండి శ్రావణ్‌కుమార్, కే శ్రావణ్‌కుమార్, సిబ్బంది త్యాగరాజు, రాజ్‌కుమార్, శ్రీనివాస్, నవీన్ ఉన్నారు.

సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

పాలకుర్తి రూరల్, జనవరి 12 : సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక పండుగలని, సంక్రాంతి పండుగ అంటేనే రంగవల్లులు గుర్తుకు వస్తాయని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవనపల్లి విశ్వేశ్వర్ అన్నారు. శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. వీటిని ఎంపీఐ గంట రవీందర్, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, మాజీ సర్పంచ్ గంగు కృష్ణమూర్తి, మాచర్ల పుల్లయ్య, ఆవిరినేని సోమేశ్వర్‌రావు, లయన్స్ ప్రతినిధులు రాపాక విజయ్, నిలీమా, చెన్నూరు వెంకటేశ్వర్లు, రాపాక రమేశ్, బిజ్జాల అనిల్, బిజ్జాల సోమన్న, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, గాదెపాక ఎల్లయ్య, శివరాత్రి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుడి అరెస్ట్

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 11 : మండలంలోని తాటికొండకు చెందిన గుమ్ముల పవన్ శుక్రవారం గంజాయిని విక్రయించేందుకు యత్నిస్తుండగా అరెస్ట్ చేసినట్లు సీఐ సట్ల రాజు తెలిపారు. రూ.37,500 విలువైన 1.5 కిలోల గంజాయిని పవన్ స్టేషన్‌ఘన్‌పూర్‌కు తీసుకురాగా విశ్వసనీయ సమాచారం మేరకు సీజ్ చేసి కేసు నమోదు చేశామని వెల్లడించారు. తనిఖీలో ఎస్సై నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఏఈవో దీపక్, కానిస్టేబుల్ శ్రీనివాస్ ఉన్నారు.

ఎస్సై సతీశ్‌ను సన్మానిస్తున్న క్రీడాకారులు

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి : ఎస్సై

బచ్చన్నపేట, జనవరి 12: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఎస్సై సతీశ్ సూచించారు. నాగిరెడ్డిపల్లిలో శుక్రవారం నిర్వహించిన క్రికెట్, క్యారమ్, చెస్ పోటీల్లో విజయం సాధించిన వారికి ఎస్సై బహుమతులు అందజేశారు. సతీశ్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. శశిధర్‌రెడ్డి, మల్లేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనగామ ప్రెస్టన్ మైదానంలో సాఫ్ట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

సాఫ్ట్‌బాల్ పోటీలకు హాజరైన తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు

ఉత్సాహంగా సాఫ్ట్‌బాల్ పోటీలు

- దక్షిణాది రాష్ట్రాల నుంచి హాజరైన 224మంది క్రీడాకారులు
- ఈ నెల 14 వరకు కొనసాగనున్న పోటీలు

జనగామ చౌరస్తా, జనవరి 12 : దక్షిణాది రాష్ట్రాల 20వ సీనియర్స్ సాఫ్ట్ బాల్ పోటీలు శుక్రవారం జనగామలో ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సహకారంతో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్టన్ స్కూల్ మైదానంలో మొదటి సారిగా మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు జిల్లా సెక్రటరీ ఎం భగత్ తెలిపారు. తొలిరోజు జరిగిన పోటీలకు ముఖ్య అతిథిగా గోవా అసెంబ్లీ మాజీ స్పీకర్ ధర్మ వీ చోడంకర్, అతిథులుగా జాతీయ సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ మౌర్య, సీఈవో ప్రవీణ్ అనూకర్ హాజరయ్యారు. ఈ నెల14వ తేదీ వరకు మ్యాచ్‌లు జరుతుగుతాయని భగత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, గోవా, కర్ణాటక రాష్ట్రాల నుంచి 224 మంది క్రీడాకారులతోపాటు 28మంది కోచ్‌లు హాజరయ్యారని తెలిపారు. ఒక్కో రాష్ట్రం నుంచి పురుషుల విభాగంలో 16మంది క్రీడాకారులు, ఇద్దరు కోచ్‌లు, మహిళల విభాగంలో 16మంది క్రీడాకారులు, ఇద్దరు కోచ్‌లు పాల్గొన్నట్లు తెలిపారు. ఏడు రాష్ట్రాల వచ్చిన క్రీడాకారులను పూల్స్ ఏ, బీ (మహిళలు, పురుషులు) జట్లుగా విభజించారు. 'ఏ'లో నాలుగు టీమ్‌లు, 'బీ'లో మూడు టీమ్‌ల మధ్య 'లీగ్ కమ్ నాకౌట్' పద్ధతిలో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళా క్రీడాకారులు, కోచ్‌లకు స్థానిక దయా నిలయంలో, పురుషులకు అగాపే గుడ్ షెపర్డ్ స్కూల్‌లో వసతి కల్పించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పీ సాంబశివరావు, జనగామ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రీతిదయాళ్, 2వ వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, ప్రెస్టన్ స్కూల్ పూర్వ హెచ్ఎం కేఎం జాన్, కరెస్పాండెంట్ బక్క ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, జనవరి 12 : ఇంటర్మీడియట్ ఫోరం-2024 క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి బైరి శ్రీనివాస్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వీ కృష్ణ స్వామి, ప్రాన్సిస్, జిల్లా అధ్యక్షుడు గంధమల్ల అబ్బసాయిలు, ప్రిన్సిపాల్స్ మంజుల, ఆంజనేయరాజు, చింత రామనర్సయ్య, నాగార్జున, హఫీజ్, సంపత్, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో క్రికెట్ పోటీలు ప్రారంభం

చిల్పూరు,జనవరి 12 : యువత క్రీడలపై దృష్టి సారించాలని ఎస్సై వినయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడా నిర్వాహకులు మేకల వినయ్, కలకోళ్ల రాజేందర్, చింతల శ్రీకాంత్ మాట్లాడుతూ విజేతలకు ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు అందిస్తామని తెలిపారు.

క్రీడలతో యువతకు మానసికోల్లాసం

పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్

పాలకుర్తి రూరల్, జనవరి 12 : క్రీడలు మానసికోల్లాసంతోపాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పాలకుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవనపల్లి విశ్వేశ్వర్ అన్నారు. యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీఐ గంట రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు దోహద పడుతాయన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో క్రీడాకారులు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, గంట భాస్కర్, దేవగిరి రామన్న, దేవగిరి రమేశ్‌శర్మ, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీలా, కడుదుల కరుణాకర్‌రెడ్డి, రాపాక విజయ్, మాచర్ల పుల్లయ్య, పీఈటీలు రాజన్న, వజ్ర, సోమ్ములు, యూత్ అధ్యక్షుడు ఎడవెల్లి సోమేశ్వర్, కార్యదర్శి సందీప్, చిట్యాల రఘు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ఎంపీఐ గంట రవీందర్

సమ్మక్క, సారలమ్మ జాతర పనుల పరిశీలన

చిల్పూరు, జనవరి 12 : మండల కేంద్రంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన అభివృద్ధి పనులను జాతర కమిటీ చైర్మన్ బొల్లం రాజ్‌కుమార్, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి తీగల మహేందర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయం లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించ